
తెలుగు సాహిత్యంలో
హాస్యోక్తులు
మువ్వల సుబ్బరామయ్య

# తెలుగు సాహిత్యంలో

# హాస్యోక్తులు

సంకలనం :

**మువ్వల సుబ్బరామయ్య**

మువ్వల పెరుమాళ్ళు & సన్స్

సూర్యారావుపేట, విజయవాడ - 520 002.

TELUGU SAHITYAM LO

# HAASYOKTHULU

Edited By :

**Muvvala Subba Ramaiah**

**MUVVALA PERUMALLU & SONS.**
29-13-19/B, Opp. St. To CHARITHA SRI HOSPITAL,
MALLIKAMBA St., SURYARAOPET,
VIJAYAWADA - 520 002.
CELL : **8978261496**

First Edition :

**January - 2011**

Title Design :

**Giridhar**

PRICE : **రూ 70-00**

DTP :
**SRI SRINIVASA GRAPHICS**
Ph : 9440397989

Printers :

**ARUNODAYA**
**Vijayawada - 2**

© ACKNOWLEDGEMENTS : ALL AUTHORS AND PUBLISHERS

## తెలుగు సాహిత్యంలో

# హాస్యోక్తులు

## మా బాగా సెలవిచ్చారు!

* "చాల్లెండి... మీరు యిలాటి తీర్పులు బాగా తీరుస్తారు... అవధాన్లుగారేం చేస్తున్నారంటే తప్పులు వ్రాయనూ, దిద్దనూ; ఆయన భార్య ఏం చేస్తున్నదంటే ఒలుక బోయనూ, ఎత్తుకోనూ... అన్నట్లు ముందు తప్పులు చేయడం తరువాత దిద్దుకోవడం. ఇదేనా జీవితంలో చేసే పని!...."

**- కవయిత్రి**

(గృహిణీపదమ్ - మల్లాది రామకృష్ణశాస్త్రి).

★ ★ ★

* గీ. "పంచదార కంటె, బరిపక్వమైనట్టి
తీయ ద్రాక్షకంటె, దేనెకంటె
నిన్నిమాట లేల, యివి మూడు గలిపిన
ముద్దకంటె వేశ్య ముద్దు తీపి."

**- కృష్ణారావు.**

(కంఠాభరణము - పానుగంటి లక్ష్మీనరసింహారావు).

★ ★ ★

* "హరిశ్చంద్రుడు ఆడి తప్పనివాడని వాడుకే కాని, అది యెంత మాత్రమూ నిజము కాదు. అతడు మొన్న నాతో గంటలో నాలుగబద్ధాలాడినాడు. పదిహేనురోజుల క్రిందట దాంభికునితో నిముషములో మూడు అబద్ధాలాడినాడు. నెల క్రిందట పరదోషారోపకుడితో వక్క క్షణంలో రెండబద్ధాలాడినాడు. వశిష్ఠుడు ఆయన పురోహితుడు కనుక అతని మాట నమ్మకూడదు. విశ్వామిత్రుడు విరోధి అంటారేమో, అతడూ రాజఋషే గనుక అతని మాటలూ నమ్మకూడదు. పురాణాలలో వ్రాసిన వాళ్ళందరూ కూడా ఋషులే గనుక వాళ్ళ యెవళ్ళ మాటలూ మొదలే నమ్మరాదు. అదంతా వట్టి బూటకము. హరిశ్చంద్రుడు అసత్యవాది అని స్థాపించడానికి మా కలి మహారాజు గారి వద్దనూ,

శనైశ్చర మహారాజు గారి వద్దనూ కావలసినన్ని అమోఘ నిదర్శనాలున్నవి. లోకంలో వారు యిద్దరే సత్యసంధులు – అని యీ మోస్తరుగా చెప్పవలెను అసత్యా!”

**– శనైశ్చరుడు,**

(కలిపురుష శనైశ్చర విలాసము – కందుకూరి వీరేశలింగం).

★ ★ ★

✻ “జ్వరమెందుకు వచ్చుననగా మన కడుపులో బొడ్డు దగ్గర దీపముండును. ఆ దీపమొకప్పుడు భగ్గున మండి పెద్దదగును. అప్పుడు లోపల వేడి చాల పుట్టును. లోపల వేడిచేత పై చర్మము గూడ వెచ్చబడును. లోపల దీపము మండుచుండుట చేతనే జబ్బుగా నున్నవానికి కడుపులో మంటలు బయలుదేరును. ఆ దీపము తగ్గి యథాప్రకారమైతే జ్వరము తగ్గిపోవును. ఆ దీపమారిపోయినప్పుడు మనము చచ్చిపోవుదము. ఆ దీపము వెలుగుటకై మనమన్నములో నెయ్యి, చమురు వేసికొనవలెను. చమురు లేకపోతే దీపాలు వెలుగవు కదా!”

**– గణపతి,**

(గణపతి – చిలకమర్తి లక్ష్మీనరసింహం).

★ ★ ★

✻ “నేను వెధవముండనీ, మీరు సరసులున్నూ, మనకంటె మరి పవిత్రం అయినవారు యెవరుంటారు ?”

**– మీనాక్షి,**

(కన్యాశుల్కం – గురజాడ అప్పారావు).

★ ★ ★

✻ “వెధవముండకి పాతివ్రత్యం అన్నమాట ఈనాటికి విన్నాను!”

**– మధురవాణి,**

(కన్యాశుల్కం – గురజాడ అప్పారావు).

★ ★ ★

✻ గీ. అన్నమున వెంట్రుకయు, సున్న మందు ఊయి
పానకములోను బుల్లయు, పాలన జీమ
సాని యింటను దల్లి, మంచమున నల్లి
సర్వసామాన్యముగ దటస్థంబు లగును!

**– శర్మ,**

(మధుసేవ – కాళ్ళకూరి నారాయణరావు).

★ ★ ★

* “ఆనాడు అక్బరు సాయిబు సూర్య నమస్కారాలు చేయగా లేంది, అన్నీ తెలిసిన మా వారు శూద్రుల యింట ఆపోసనం పుచ్చుకుంటే ఏం దోషమా అంట!”

**– అనంతలక్ష్మి,**

(కృష్ణాతీరం – మల్లాది రామకృష్ణశాస్త్రి).

★ ★ ★

* “దేవుడు బండి యెక్కి యాకాశము మీద తిరుగుచుండును. ఆ బండి చప్పుడే యురుము. అప్పుడప్పుడా బండి సీల లూడి క్రింద బడుచుండును. అవియె పిడుగులు. దేవుని బండికి గట్టిన గుఱ్ఱాల డెక్కలు రాళ్ళమీద తగులుట వల్ల నిప్పులు మంటలు బయలుదేరును. అవియె మెఱుపులు. వాననగా తిరిగి తిరిగి వచ్చిన మీదట దేవుని వంటిమీద పట్టిన చెమట. గాలి వీచునప్పుడు వానరాకపోవుటకు గారణమేమో తెలుసునా ? గాలి విసరినప్పుడు చెమట యారిపోవును. సూర్యుడనగా దేవుడుగారి యింట బెట్టి కొన్న కుంపటి. చంద్రుడంటే దేవుడుగారి యింట్లో యిత్తడిగిన్నె.”

**– గణపతి,**

(గణపతి – చిలకమర్తి లక్ష్మీనరసింహం).

★ ★ ★

* “ఏటికేడాదీ పురాణం జెప్పేవాడికి, ఎదుటివాడి కునికిపాట్లేం దెలుస్తాయ్!”

**– రాజమ్మ,**

(కృష్ణాతీరం – మల్లాది రామకృష్ణశాస్త్రి).

★ ★ ★

* “అదేమిటన్నపూర్ణక్కా! అన్నీ యెఱిగిన దానివి. నీవు కూడా అల్లా వెఱ్ఱిపడతావేమిటి ? ఆయనకేం ? మహారాజు! అచ్చటా ముచ్చటా చూచారు. అన్నెం పున్నెం అనుభవించారు. హాయిగా పోతున్నారు! కాస్త వెనకా ముందు కాని, అంతా అక్కడి వాళ్ళవే! నెత్తిన ముసుగేసుకుని నేనెల్లా తిరగనంటావా! యేం చేస్తాం ? యెవరికి తప్పింది ? మేమంతా తిరగడం లేదూ ? మన లెక్కేమిటి ? మహా మహావాళ్లు తిరిగారు! పాండ్రాజు చస్తే పదహారువేల గోపికలూ తిరిగారా లేదా ? యెదటి వాళ్ళ నెంచగూడదు, చెడ్డ మాట చెప్పకూడదు. దీనికేం గాని నక్షత్రం మంచిది కాకపోతే నానా తిప్పలూ పడవలసి వస్తుంది. కాస్త వూపిరుండగానె గడప దాటించండి. అల్లా చూస్తావేవీ ? అందులో యేదీ తప్పు లేదు. బ్రహ్మాండ నాయకుడైనా సరే, ప్రాణం వుండగానే బయటకీడ్చక తప్పదు. బొడ్డున

మాణిక్యంతో పుట్టిన పోలిసెట్టి నేం జేశారు ? వేడి కాస్త తగ్గినట్టు కనబడగానే వెలపల పారేశారు. అయిదు రోజులు వానలో నాని నాని ఆరోనాడు కాబోలు చచ్చాడు. ఎదటివాళ్ళ నెంచకూడదు, చెడ్డ మాట చెప్పకూడదు. అన్నట్టు అసలు మాట చెప్పనేలేదు.ఆనక అఘోరించక ఆవకాయ జాడీ, మాగాయగూనా, పచ్చళ్ళ కుండలూ, పట్టుపంచెలూ, కందిపప్పు తొట్టి, గదుల పెట్టి, అటుకుల సంచీ, అప్పడాల డబ్బా, వడియాల బుట్టా, వత్తుల పెట్టె, చల్ల కుండ, పాల చట్టీ, నూనె పిడతా, నేతి ముంతా, మంగలం, మడి చాటా తీయించి తిన్నగా అటకమీద పారేయించు. సంసారమా మరోటా ?ఊపిరుండగానే సర్దుకోకపోతే వూరగాయల కోసం సంవత్సరం పొడుగునా చచ్చినవాళ్ళ కోసం యేడ్చినట్లు యేడవవలసి వస్తుంది. మీ బావగారు పోయినప్పుడు మినప సున్ని మైలబడితే మాటాడకుండా మయిలలోనే మింగవలసి వచ్చింది. అన్నీ అనుభవించిన ముండను గనుక చెప్పాను. ఆ పైన మీ యిష్టం.”

**– ఇచ్చకాల బుచ్చెమ్మ,**

(సంసారనటన – కాళ్ళకూరి నారాయణరావు గారి చివరి రచన, అముద్రితం).

★ ★ ★

✻ “గాడిద అందిట... పాటకి నేను–అందానికి... మా అప్ప... అందిట...”

**– మధురవాణి,**

(కన్యాశుల్కం – గురజాడ అప్పారావు).

★ ★ ★

✻ “వేదముల కర్థము లేనప్పుడా కాలమందలి స్త్రీ లిట్టివారని యెవరికి దెలియును ? నే నొక్కటే యుక్తి జెప్పెదను. బ్రహ్మచారికి గౌపీన ముండవలయును. ఉండి తీరవలయును. స్త్రీకి గౌపీనార్హత యెచ్చట నున్నదో చెప్పు ? కుండల ఖండితమైన రెవిక దపా. మొలత్రాటి కర్హత యున్నప్పుడు కౌపీనమునకర్హత యుండును. అది లేనప్పుడిది లేదు. అందు బ్రహ్మచర్యము స్త్రీకి లేదు. ఉండవలసిన బ్రహ్మచర్యము పురుషులతోనే. యెక్కడను లేదు, ఒక్క మా యింట దప్ప. శాస్త్రీ! నాకు గంపెడు పిల్లలున్నారా! బ్రహ్మచర్య వ్రత మే మాత్రమును బెసగనీయకుండ నిందఱు పిల్లలను గంటిని.”

**– సోమావధానులు,**

(కంఠాభరణము – పానుగంటి లక్ష్మీనరసింహారావు).

★ ★ ★

* "మీకు కూడా యిటువంటి బుద్ధే పుట్టిందండీ ? ఇది కలియుగం. యెవ్వరేమి చేస్తారు ? యిఖ శాస్త్రాలు చేసిన పూర్వపు వాళ్ళంతా వట్టి బుద్ధిహీనులు! అనాదిగా జరుగుతూ వున్న ఆచారాన్ని మాన్పడానికి నాలుగు వచ్చీరాని యింగిలీషు ముక్కలు చదువుకోవడం తోటే మనము మహా బుద్ధివంతులము! యథారాజా తథాప్రజా అన్నాడండి. గోవు మాంసం తినేవారు ప్రభుత్వానికి వచ్చిన తరువాత యిఖ యెలా అవుతుందండీ ? అమ్మవారిని ఆలోచించకుండా గోదావరిని కట్టివేసినారు గదాండి ? దేవతలనే యిలా చేస్తే వాళ్ళకు మనుష్యులంటే లక్ష్యమే లేదు. బ్రాహ్మణుల మాన్యాలకు పన్నులు కట్టినారు. 'కతాపంచ సహస్రాణి జాయంతే వర్ణ సంకరాః' అన్నమాట నిజం అయినది. అందటి కంటే బ్రాహ్మల యెక్కువేమంటారు, గుళ్ళో దేవుళ్ళను రాళ్ళంటారు. దయ్యాలు లేవంటారు. పురాణాలలో చెప్పిన కల్లు సముద్రాలూ, నేతి సముద్రాలు అబద్ధమంటారు! సూర్యుడూ చంద్రుడూ అచేతనములంటారు. వకటేమిటీ, యింగ్లీషు చదువుకొన్న వాళ్ళకు సర్వం నాస్తి. అటువంటి నాస్తికులను పట్టుకొని శిక్షించేవారు లేరు. పూర్వం వలె రాతి గానుగలలో పెట్టి ఆడించే రాజులుంటే వీళ్లు యిట్లా అంటారండీ ?"

**– వెంకన్న,**

(కౌతుకవర్ధని – కందుకూరి వీరేశలింగం).

★ ★ ★

* "యేడు సముద్రాలు ఏడిసినట్టే వున్నాయి. పాల సముద్రం వుంటూ వుండగా మళ్ళీ పెరుగు సముద్రం, నేతి సముద్రం యెందుకోయి! ఇది ప్లియోనిజమ్. పునరుక్తి. మరో తెలివితక్కువ చూశావా ? ఎందుకూ పనికిమాలిన ఉప్పు సముద్రం మన నెత్తిన కొట్టి, పెరుగు, పాలు, నెయ్యి, చెరుకుపానకం యీ సముద్రాలన్నీ యవడికీ అంతుకు రాకుండా దూరంగా విసిరేశాడోయి. ఒక సంవత్సరంగాని, నాకు దేవుడు దివాన్గిరీ యిస్తే, భీముని పట్టణానికి పాల సముద్రం, విశాఖపట్టణానికి మంచినీళ్ళ సముద్రం, కళింగపట్టణానికి చెరుకు సముద్రం తెస్తాను. యీ యీస్టర్ను ఘాట్సు అంతా పొగాకు అరణ్యం చేస్తాను."

**– గిరీశం,**

(కన్యాశుల్కం – గురజాడ అప్పారావు).

★ ★ ★

* "మీ మగవాళ్ళనే పెళ్ళి చేసుకోవాలని ఏ శాస్త్రంలో వుంది ? ఆడవాళ్ళని మోసగించి వలలో వేసుకునేందుకు మగవాళ్ళందరూ మొనగాళ్ళు... తెలియక మోసపోతున్నారు కాని... తెలిస్తే ఏ మానుషమున్న ఆడది.... మొగవాణ్ణి పెళ్ళి చేసుకునేందుకు

వప్పుకుంటుంది ? ... నా యిష్టం మీదనే వదిలిపెడితేనా.... మా మామయ్య కూతురు కామాక్షిని పెళ్ళి చేసుకునేదాన్ని..... హాయిగా ఎంతో అన్యోన్యంగా ఉండేవాళ్ళం...”

**– కవయిత్రి,**

(గృహిణీపదమ్ – మల్లాది రామకృష్ణశాస్త్రి).

★ ★ ★

✻ “జగత్ప్రఖ్యాతి వడసిన – షేక్స్పియర్ త్రాగుబోతు, షెరిడెన్ త్రాగుబోతు, విల్సన్ త్రాగుబోతు, నెల్సన్ త్రాగుబోతు. మనలో వ్యాసుడు త్రాగుబోతు, వాల్మీకి త్రాగుబోతు, కాళిదాసు త్రాగుబోతు, కబీరుదాసు త్రాగుబోతు. ముప్పది మూడు కోట్ల దేవతలు త్రాగుబోతులు, మునులందఱు త్రాగుబోతులు. ఇప్పటి నాగరిక ప్రపంచంలో త్రాగనివానికి తావే లేదు. త్రాగినవాడే యూరికి తలమానికము – త్రాగినవాడే నలుగురిలో తగవరి! త్రాగిన వానికే యూరిలో దాక్షిణ్యము – త్రాగిన వానికే యింటిలో ధర్మపిండము! త్రాగినవానికే సభలో తాంబూలము – త్రాగిన వానికే మేజువాణిలో దండము! ప్రభువు త్రాగక పాలింపలేడు. సేవకుడు త్రాగక సేవింపలేడు. వకీలు త్రాగక వాక్కు మెదపలేడు. వైద్యుడు తాగక వ్యాధిని గనిపెట్టలేడు. కవి తాగక కలం పట్టలేడు. గాయకుడు తాగక కంఠమెత్తలేడు. పూజారి త్రాగక పులకాపు పెట్టలేడు. అర్చకుడు త్రాగక హారతి పట్టలేడు. వంటవాడు త్రాగక వండలేడు. వడ్డనవాడు త్రాగక వడ్డింపలేడు. పెండ్లిలో త్రాగుడు, పేరంటములో త్రాగుడు. విందులో త్రాగుడు, వీడుకొలుపులో త్రాగుడు. క్లబ్‌లో త్రాగుడు, గ్రంథకంటిలో త్రాగుడు. రచ్చలో త్రాగుడు, రైలులో త్రాగుడు. భోగములో త్రాగుడు, రోగములో త్రాగుడు. చావులో త్రాగుడు, శ్రాద్ధములో త్రాగుడు. ఈ విధముగా త్రాగుడు ఇష్టదైవము వలె నిహపరసాధనమై – పడుగుపేకల వలె ప్రపంచమంతయు నిండి – గాలి, వెలుగుల వలె గౌరవాదరములను బడసినది. వడయుచున్నది, వడయ నున్నది.”

**– శర్మ,**

(మధుసేవ – కాళ్ళకూరి నారాయణరావు).

★ ★ ★

✻ “తురకలు ధ్యానకాలమున జెవులు మూసికొందురు. మనవారు ముక్కు మూసికొందురు. బ్రహ్మ సామాజికులు కన్నులు మూసికొందురు. మరికొందరు నోరు మూసికొందురు. ప్రార్థన కాలమందలి దేహావస్థలు పలువిధములయి యున్నవి. ప్రధానమగు భక్తి యున్న యెడలనివి యెన్ని భేదములుగనున్నను బ్రమాదము లేదు. దౌడలు గొట్టుకొనవచ్చును గాని, మనసులోని యూపులాట లాపవచ్చునా ? కణతలు బొడుచుకొనవచ్చును గాని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1832**

* * *